# Prime Minister Shri NarendraModi delivers Keynote Address at The Sydney Dialogue

November 18, 2021

## ‘సిడ్నీ డైలాగ్’లో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కీలకోపన్యాసం

నవంబర్ 18, 2021

**‘సిడ్నీ డైలాగ్’ సదస్సులో ప్రధాన మంత్రి కీలకోపన్యాసం చేశారు, భారత సాంకేతిక పరిణామం మరియు విప్లవం అనే అంశంపై ప్రసంగించారు.**

**భారత్‌లో చోటు చేసుకుంటున్న అయిదు ముఖ్యమైన మార్పుల గురించి పేర్కొన్నారు.**

**‘‘బహిరంగ స్వభావం అనేది ప్రజాస్వామ్యం యొక్క అతిపెద్ద బలం. అదే సమయంలో, కొన్ని స్వార్థపూరిత శక్తులు ఈ బహిరంగతను దుర్వినియోగం చేయాడాన్ని మనం అనుమతించకూడదు’’**

**‘‘భారత్ యొక్క డిజిటల్ విప్లవం అనేది మా ప్రజాస్వామ్య వ్యవస్థ, మా జనాభా, అలాగే మా ఆర్థిక వ్యవస్థ అంతటిలో పాతుకుపోయింది’’**

**‘‘మేము డేటాను ప్రజల సాధికారత యొక్క మూలంగా ఉపయోగిస్తాము. వ్యక్తిగత హక్కులకు సంబంధించి బలమైన హామీనిస్తూనే, ప్రజాస్వామ్య చట్రంలో దీన్ని నెరవేర్చడంలో భారత్‌కు సాటిలేని అనుభవం ఉంది’’**

**‘‘భారత్ యొక్క ప్రజాస్వామ్య సంప్రదాయాలు అనేవి అనాదిగా వస్తున్నాయి; తన ఆధునిక సంస్థలు ఎంతో పటిష్టమైనవి. అలాగే, వసుధైక కుటుంబం అనే భావనను మేము ఎల్లప్పుడూ విశ్వసిస్తాము’’**

**జాతీయ హక్కులను గుర్తించి, ఇంకా అదే సమయంలోవాణిజ్యం, పెట్టుబడులు మరియు భారీ స్థాయిలో ప్రజా ప్రయోజనాలను ప్రోత్సహించే విధంగా ప్రజాస్వామ్య దేశాలు కలిసికట్టుగా పనిచేసేందుకు ప్రధాని రోడ్‌మ్యాప్‌ను అందించారు.**

**‘‘క్రిప్టో కరెన్సీలపై ప్రజాస్వామ్య దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయడం చాలా ముఖ్యం అలాగే ఇవి మన యువతను చెడగొట్టగల తప్పుడు చేతుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలి’’**

'సిడ్నీ డైలాగ్' సదస్సు ప్రారంభ కార్యక్రమంలో నేడు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కీలకోపన్యాసం చేశారు. 'భారత్ యొక్క సాంకేతిక పరిణామం మరియు విప్లవం' అనే థీమ్‌పై శ్రీ మోదీ ప్రసంగించారు. ఈ ప్రసంగానికి ముందు ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి శ్రీ స్కాట్ మారిసన్ పరిచయ సందేశాన్ని వినిపించారు.

ఇండో పసిఫిక్ ప్రాంతంలో అలాగే వర్ధమాన డిజిటల్ ప్రపంచంలో భారత్ యొక్క ప్రధాన పాత్రకు ఉన్న గుర్తింపును ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. డిజిటల్ యుగం ప్రయోజనాలను పేర్కొంటూనే, సముద్ర గర్భం నుంచి సైబర్ ఇంకా స్పేస్ వరకు ప్రపంచం కొత్త రిస్కులు అలాగే విభిన్న ముప్పుల ద్వారా కొత్త రకం వివాదాలను సైతం ఎదుర్కొంటోందని కూడా ప్రధాని చెప్పారు. "ప్రజాస్వామ్యం యొక్క అతిపెద్ద బలం ఏంటంటే, బహిరంగ స్వభావం. అదే సమయంలో, కొన్ని స్వార్థపూరిత శక్తులు ఈ బహిరంగతను దుర్వినియోగం చేయడాన్ని మనం అనుమతించకూడదు" అని ప్రధాని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య అలాగే డిజిటల్ సారథిగా, ఉమ్మడి శ్రేయస్సు ఇంకా భద్రత కోసం భాగస్వామ్య దేశాలతో కలిసి పనిచేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాన మంత్రి చెప్పారు. "భారత్ యొక్క డిజిటల్ విప్లవం అనేది మా ప్రజాస్వామ్య వ్యవస్థ, జనాభా, అలాగే మా ఆర్థిక వ్యవస్థ అంతటిలో పాతుకుపోయింది. మా యువత యొక్క చొరవ ఇంకా నవకల్పన అనేవి దీనికి దన్నుగా నిలుస్తున్నాయి. భవిష్యత్తులోకి దూసుకెళ్లేందుకు గత సవాళ్లను మేము ఒక అవకాశంగా మలుచుకుంటున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

భారత్‌లో చోటు చేసుకుంటున్న అయిదు ముఖ్యమైన మార్పులను ప్రధాన మంత్రి పేర్కొన్నారు. అందులో మొదటిది, ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన ప్రజా సమాచార వ్యవస్థ భారత్‌లో నెలకొల్పబడుతోంది. 130 కోట్ల మందికి పైగా భారతీయులు ప్రత్యేకమైన డిజిటల్ గుర్తింపును కలిగి ఉన్నారు, 6 లక్షల గ్రామాలు త్వరలోనే బ్రాడ్‌బ్యాండ్‌తో అలాగే ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన పేమెంట్ వ్యవస్థ అయినటువంటి యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్)తో కనెక్ట్ అవ్వనున్నాయి. రెండోది, ప్రభుత్వ పాలన, ప్రజలను సమ్మిళితం చేయడం, సాధికారత, కనెక్టివిటీ, ప్రోత్సాహకాలు మరియు సంక్షేమాన్ని అందించడంలో డిజిటల్ సాంకేతికత వినియోగం. మూడోది, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద, అత్యంత వేగవంతంగా వృద్ధి చెందుతున్న స్టార్టప్ ఎకో-సిస్టమ్ భారత్‌లో ఉంది. నాలుగోది, భారత్ యొక్క పారిశ్రామిక మరియు సేవల రంగాలు, ఆమాటకొస్తే వ్యవసాయం కూడా, భారీ డిజిటల్ పరివర్తన దిశగా దూసుకెళ్తున్నాయి. ఇక అయిదవది, బారత్‌ను భవిష్యత్తు కోసం సంసిద్ధం చేసేందుకు తీవ్రమైన కృషి జరుగుతోంది. "5జీ ఇంకా 6జీ వంటి టెలికం సాంకేతికతల్లో స్వదేశీ సామర్థ్యాలను అభివృద్ధి చేసేందుకు మేము పెట్టుబడులు పెడుతున్నాం. ఆర్టిఫిషియల్

ఇంటెలిజెన్స్ అలాగే మెషీన్ లెర్నింగ్స్ విషయంలో, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మానవ కేంద్రీకృతంగా ఇంకా నైతికత్వంతో ఉపయోగించుకోవడానికి సంబంధించి అగ్రగామి దేశాల్లో ఒకటిగా భారత్ నిలుస్తోంది. క్లౌడ్ ప్లాట్‌ఫామ్‌లు అలాగే క్లౌడ్ కంప్యూటింగ్‌లో మేము బలమైన సామర్థ్యాలను అభివృద్ధి చేస్తున్నాము" అని ఆయన వివరించారు.

భారత్ యొక్క పునరుద్ధరణ తత్వం అలాగే డిజిటల్ సార్వభౌమత్వం గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, "హార్డ్‌వేర్‌పై ముము దృష్టి పెడుతున్నాం. సెమీ కండక్టర్ల కీలక తయారీదారుగా అవతరించేందుకు మేము రాయితీల ప్యాకేజీని సిద్ధం చేస్తున్నాం. భారత్‌లో ఎలక్ట్రానిక్స్ మరియు టెలికం రంగాల్లో మేము అందిస్తున్న ఉత్పత్తి ఆధారిత రాయితీ స్కీమ్‌లు అనేవి భారత్‌లో తమ తయారీ కేంద్రాలను నెలకొల్పే విధంగా ఇప్పటికే స్థానిక మరియు ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకర్షిస్తున్నాయి" అని చెప్పారు. డేటా రక్షణ, ప్రైవసీ మరియు భద్రత విషయంలో భారత్ యొక్క నిబద్ధతను కూడా ఆయన నొక్కి చెప్పారు. "అదే సమయంలో, ప్రజల సాధికారత యొక్క మూలంగా మేము డేటాను ఉపయోగిస్తాము. వ్యక్తిగత హక్కులకు సంబంధించి బలమైన హామీనిస్తూనే, ప్రజాస్వామ్య చట్టంలో దీన్ని నెరవేర్చడంలో భారత్‌కు సాటిలేని అనుభవం ఉంది" అని ప్రధాని పేర్కొన్నారు.

వై2కే సమస్యను అధిగమించడంలో భారత్ అందించిన సహకారం అలాగే కోవిడ్ ప్లాట్‌ఫామ్‌ను ప్రపంచమంతటికీ ఒక ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌గా అందిస్తుండటం అనేవి భారత్ యొక్క విలువలు అలాగే దార్శనికతకు ఉదాహరణలుగా నిలుస్తాయని ప్రధాని చెప్పారు. "భారత్ యొక్క ప్రజాస్వామ్య సాంప్రదాయాలు అనేవి అనాదిగా వస్తున్నాయి; తన ఆధునిక సంస్థలు ఎంతో పటిష్టమైనవి. అలాగే, వసుధైక కుటుంబం అనే భావనను మేము ఎల్లప్పుడూ విశ్వసిస్తాము" అని ఆయన వివరించారు.

ప్రజా ప్రయోజనాలు, సమ్మిళిత అభివృద్ధి అలాగే సామాజిక సాధికారత కోసం సాంకేతికత మరియు పాలసీని వినియోగించడంలో భారత్‌కు ఉన్న విస్తృతమైన అనుభవం, వర్ధమాన దేశాలకు అత్యద్భుతంగా సహాయపడగలదని శ్రీ మోదీ పేర్కొన్నారు. "దేశాలు అలాగే తమ ప్రజలకు సాధికారిత చేకూర్చడంలో ఇంకా ఈ శాతాబ్దపు అవకాశాలను అందిపుచ్చుకోవడం కోసం వారిని సిద్ధం చేయడానికి మనం కలిసి పనిచేయవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్య దేశాలన్నీ కలిసి పనిచేయడానికి సంబంధించి రోడ్‌మ్యాప్‌ను అందిస్తూ, శ్రీ మోదీ "భవిష్యత్తు సాంకేతికతల్లో పరిశోధన మరియు అభివృద్ధి విషయంలో కలిసి పెట్టుబడులు పెట్టడం; నమ్మకమైన తయారీ కేంద్రాలు మరియు సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయడం; సైబర్ భద్రతపై, కీలకమైన సమాచార

వ్యవస్థలను పరిరక్షించుకోవడంపై నిఘా మరియు కార్యాచరణ సహకారాన్ని విస్తృతం చేసుకోవడం; ప్రజాభిప్రాయాలకు సంబంధించి అవకతవకలను నివారించడం; అలాగే, డేటా పాలన ఇంకా డేటాను రక్షించే మరియు సురక్షితమైన సీమాంతర ప్రవాహం కోసం ప్రమాణాలు మరియు నియమాలను రూపొందించడానికి" సహకార కార్యాచరణ వ్యవస్థ (ఫ్రేమ్‌వర్క్) కోసం పిలుపునిచ్చారు.

ఈ నేపథ్యంలో, క్రిప్టో కరెన్సీకి సంబంధించిన ఉదాహరణను ఆయన ప్రస్తావించారు అలాగే "ఈ క్రిప్టో కరెన్సీ విషయంలో ప్రజాస్వామ్య దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయడం చాలా ముఖ్యం ఇంకా ఇవి మన యువతను చెడగొట్టగల తప్పుడు చేతుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలి" అని ప్రధాని పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 18, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.